# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023

MEDAK

పేజీలు : 8
PAGES


సిద్దిపేట డిగ్రీ కాలేజీ మైదానంలో మార్నింగ్ వాక్

మోడల్ బస్టాండ్‌ను సందర్శించిన మంత్రి పొన్నం

ఉచిత బస్సు సదుపాయంపై మహిళలతో ముచ్చట

8



సిద్దిపేటలో మహిళా ప్రయాణికులతో మాట్లాడుతున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## త్వరలోనే ఫ్రీ బస్‌పాసులు

- అర్హులందరికీ అందజేస్తాం
- ప్రజాభిప్రాయం మేరకే ప్రభుత్వ నిర్ణయాలు
- బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

**‘ప్రజాభిప్రాయం మేరకే ప్రభుత్వ విధానాలు ఉంటాయి.** బాలికలు, విద్యార్థులు ఇక నుంచి బస్‌పాస్‌లు తీసుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ బస్‌పాస్‌లను అందిస్తాం’.. అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఆయన మార్నింగ్ వాక్ చేశారు. సిద్దిపేట మోడల్ బస్టాండ్‌ను సందర్శించారు. మహిళా ప్రయాణికులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి పథకంపై పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు మహిళలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**- సిద్దిపేట/ సిద్దిపేట టౌన్, డిసెంబర్ 13**

నర్సాపూర్‌లో సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



# ప్రజల పక్షాన నిలబడతాం

- కాంగ్రెస్ హామీల అమలుకు పోరాడుతాం
- పని తప్ప.. పగలు, ప్రతీకారాలు తెలియని వ్యక్తి కేసీఆర్
- నర్సాపూర్ బీఆర్ఎస్ కంచుకోటని మరోసారి నిరూపించారు
- హ్యాట్రిక్ విజయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం
- అధికారం కోల్పోవడం స్పీడ్ బ్రేక్ మాత్రమే
- అబద్ధాలు ప్రచారం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కింది
- బీఆర్ఎస్‌కు ఒడిదొడుకులు సహజమే
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- నర్సాపూర్‌లో నియోజకవర్గ కృతజ్ఞత సభ
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు
- పెద్ద ఎత్తున తలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలయ్యేలా** ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ కృతజ్ఞత సభను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అధ్యక్షతన, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్, బస్‌డిపో, రోడ్లు, మున్సిపాలిటీ వంటివి ఎన్నో తీసుకొచ్చామని గుర్తు చేశారు. అధికారం కోల్పోవడం కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, అంతిమంగా గమ్యం చేరేది బీఆర్ఎస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలమని, హరీశ్‌రావు దిశానిర్దేశం మేరకు కష్టపడి పనిచేసి తనను గెలిపించారని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు.

**- నర్సాపూర్, డిసెంబర్ 13**

వివరాలు 8లో..

## మెదక్ ఎంపీ రాజీనామా

- లోక్‌సభ స్పీకర్‌కు రాజీనామా పత్రం అందజేసిన కొత్త ప్రభాకర్‌రెడ్డి
- ఇటీవల దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపు

దుబ్బాక, డిసెంబర్ 13: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మెదక్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని బుధవారం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లాను కలిసి అందజేశారు. పదేండ్లుగా మెదక్ ఎంపీగా ఉంటూ, ప్రజలకు చేసిన సేవలతో పాటు అభివృద్ధి పనులు, పార్లమెంట్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సహకరించిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



కొత్త ప్రభాకర్‌రెడ్డి(ఫైల్)

## ప్రజా సంక్షేమంపై రాజీపడేది లేదు

- శక్తిమేర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్దాం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- అభివృద్ధి పనుల ప్రగతిపై అధికారులతో సమీక్ష

6



పటాన్‌చెరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు
- నెలాఖరులోగా రుణాల టార్గెట్ రీచ్‌కావాలి
- జిల్లాలో తోటల పెంపకం ప్రక్రియ చేపట్టాలి
- సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

6



సిద్దిపేటలో అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్